క్లుప్తంగా

నేడు చుండూరులో ఎన్నికల ప్రచారం

వేమూరు: చుండూరు, వేమూరు మండలాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరుగుతుందని మండల పార్టీ అధ్యక్షుడు అనపురెడ్డి రఘురామిరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. చుండూరు మండలంలోని చినపరిమి గ్రామంలో సోమవారం ఉదయం 6 గంటలకు ప్రచారం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. వేమూరు మండలంలోని జంపని గ్రామంలో సాయంత్రం 4 గంటలకు ప్రచారం నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఎన్నికల ప్రచారం విజయవంతం చేయాలని ఆయన కోరారు.

వైఎస్సార్ సీపీకే మాదిగల మద్దతు

పోతుమర్రు(వేమూరు): వైఎస్సార్ సీపీ అభ్యర్థి వరికూటి అశోక్‌బాబు గెలుపుకు మాదిగలు పూర్తి మద్దతు ఇవ్వాలని మాదిగ మహాసేన రాష్ట్ర అధ్యక్షులు కొరిటిపాటి ప్రేమ కుమార్‌మాదిగ అన్నారు. వేమూరు మండలంలోని పోతుమర్రు గ్రామంలో ఆదివారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాదిగలకు అనేక సంక్షేమ పథకాలు అందించడం జరిగిందన్నారు. మాదిగ పల్లెలకు వెళ్లి సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ గెలుపు కోసం కృషి చేయాలని కోరడం జరిగిందన్నారు. వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల వల్ల మాదిగలకు లబ్ధి చేకూరిందన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కూచిపూడి మైనా, ఎంపీటీసీ ఈపూరు కుసుమ, కొల్లెవరుపు సలోమాను, చందోలు బాబురావు, అత్తోట బాబురావు, కె నరేష్, ఈపూరు ఏసురాజు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా జిల్లెలమూడి అమ్మవారి కల్యాణం



బాపట్ల: మండలంలోని జిల్లెలమూడి గ్రామంలో వేంచేసియున్న అమ్మవారి కల్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా ఆదివారం నిర్వహించారు. శ్రీ విశ్వజనని పరిషత్ చైర్మన్ వీఎస్ఆర్. మూర్తి శ్రీ అనసూయేశ్వరాలయంలో వేద ఆశీర్వచనముల మధ్య పదవీ బాధ్యతలు చేపట్టారు. అనంతరం భక్తజన సందోహం మధ్య వేద మంత్రోచ్చారణలతో అంగరంగ వైభవంగా కళ్యాణోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ విశ్వజననీ పరిషత్ ట్రస్ట్ ప్యాట్రిన్ బ్రహ్మాండం రవీంద్రరావు, సభ్యులు దినకర్, గిరిధర్ కుమార్, రామబ్రహ్మం, ధర్మసూరి, రాఘవేంద్ర రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా బ్యాలెట్ ఓటింగ్



గుంటూరు రూరల్: నల్లపాడు గ్రామం లయోలా పాఠశాలలో జరుగుతున్న బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా సాగింది. నల్లపాడు పోలీస్ స్టేషన్ సీఐ నరేష్‌కుమార్ పర్యవేక్షణలో సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. పోలింగ్ కేంద్రం చుట్టుపక్కల ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన చర్యలు తీసుకున్నారు. ప్రధాన రహదారి వెంట, పాఠశాలలో సిబ్బంది పర్యవేక్షణ చేశారు.

గ్రోమోర్ రైతు సంబరాలు



గుంటూరు రూరల్: బుడంపాడులోని ఐటీసీ గోదాముల్లో ఆదివారం కోరమాండల్ గ్రోమోర్ రైతు సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు మోహన్ మాట్లాడుతూ గ్రోమోర్ ఎరువులు కొనుగోలు చేసిన రైతులకు లక్కీ డ్రా పద్ధతిలో విజేతలను ఎంపిక చేశామన్నారు. ప్రకాశం జిల్లాకు చెందిన 9 మంది రైతులకు టీవీఎస్ ఎక్సెల్ వాహనాలను అందించటం జరిగిందన్నారు. కార్యక్రమంలో జోనల్ మేనేజర్ హరి, నానో డీఏపీ బిజినెస్ మేనేజర్ స్వరూప్, మార్కెటింగ్ అధికారి తిరుపతి రావు, లాజిస్టిక్ ఆఫీసర్ యోగేశ్‌రెడ్డి, అగ్రోనమిస్ట్ వెంకటేష్ తదితరులున్నారు.

త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం

గుంటూరు రూరల్: వట్టిచెరుకూరు మండలంలోని పల్లపాడు, సొపాడు గ్రామాల్లో ఆదివారం త్రైత సిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి హిందూ జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంతం భగవద్గీత ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించిన ఆధ్యాత్మిక త్రైత సిద్ధాంత గ్రంధాలను ప్రచారం చేశారు. త్రైత సిద్ధాంతం ముఖ్య ఉద్దేశాన్ని ప్రజలకు తెలిపారు. కార్యక్రమంలో హిందూ జ్ఞానవేదిక గుంటూరు కమిటీ అధ్యక్షుడు రౌతు శ్రీనివాసరావు, కృష్ణారావు, రొంపిచర్ల రామకృష్ణ, శివలింగంనాయక్, బ్రహ్మం, రోహిత్, సుబ్బారావు, ప్రకాష్, అన్నపూర్ణ, ప్యారమ్మ, షైనీ, చంద్రిక, విద్య, దిల్షాద్ తదితరులు పాల్గొన్నారు.

కొలువుదీరేది వైఎస్సార్ సీపీ ప్రభుత్వమే

- ప్రజల గుండెల్లో గుడి కట్టుకున్న నాయకుడు సీఎం జగన్
- ఆయన ముందు కూటమి కుప్పిగంతులు సాగవు
- భట్టిప్రోలులో అశోక్‌బాబు సోదరుడు డాక్టర్ అమృతపాణి, ఎస్పీరెడ్డిల ఎన్నికల ప్రచారం

ప్రచార పర్వం

ఐలవరం(భట్టిప్రోలు): ప్రతిపక్షాలన్నీ ఒక్కటై ప్రజల గుండెల్లో గుడి కట్టుకున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఓడించేందుకు కుటిల రాజకీయాలు చేస్తున్నారని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వరికూటి అశోక్ బాబు సోదరుడు డాక్టర్ వరికూటి అమృతపాణి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి, మండల ఎన్నికల పరిశీలకులు కొండా శివప్రసాద రెడ్డి (ఎస్పీరెడ్డి)లు పేర్కొన్నారు. భట్టిప్రోలు మండలం ఐలవరంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలసి ఆదివారం నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో వీరు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ మేనిఫెస్టోను ప్రజలు స్వాగతిస్తున్నారన్నారు. ప్రజలకు ఏమి చేయగలమో, ఎంత మంచి చేయవచ్చో అదే చెప్పారన్నారు. నవరత్న పథకాలను మరింత మెరుగుపరచి మేనిఫెస్టోలో పొందుపరిచారన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాచర్ల కోటేశ్వరరావు, జొన్నాదుల శరత్, మాచర్ల హేమసుందరరావు, తాతా అశోక్, ఎం.తులసి, రంగయ్య, బి.బసవయ్య, గట్టు శ్రీనివాసరావు, జొన్నాదుల వెంకటేశ్వర్లు, మాచర్ల వీరేంద్ర, దీపాల తేజ, ఈడే రామకృష్ణ, పడమటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జోరుగా వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచారం

రేపల్లె రూరల్: సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తుండటంతో రేపల్లె నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం ముమ్మరంగా కొనసాగుతోంది. వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలే స్టార్ క్యాంపెయినర్‌లుగా ఇంటింటికీ తిరుగుతూ ఐదేళ్ల కాలంలో నవరత్న పథకాల ద్వారా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన మంచిని వివరిస్తున్నారు. ఆదివారం పట్టణ, మండలంలోని కౌన్సిలర్‌లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, ముఖ్య నాయకులు ఇంటింటికీ పర్యటించి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులైన నందింగం సురేష్, డాక్టర్ ఈవూరు గణేష్‌లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. పట్టణంలోని 6వ వార్డులో వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ గడ్డం రాధాకృష్ణ మూర్తి, 5వ వార్డులో వైఎస్సార్ సీపీ చేనేత విభాగం రాష్ట్ర కార్యదర్శి పట్టెం శ్రీనివాసరావు, కౌన్సిలర్ నీలా లక్ష్మణబాబు, 9వ వార్డులో కౌన్సిలర్ బొలిశెట్టి సత్యనారాయణ, 23వ వార్డులో వార్డు ఇన్‌చార్జ్ కృష్ణారెడ్డి, మండలంలోని మోర్లవారిపాలెం గ్రామంలో ఎంపీటీసీ సభ్యురాలు అలివేలుమంగమ్మ, రాజుకాల్వలో సర్పంచ్ తలశిల శ్రీనివాసరావు, పెనుమూడిలో సర్పంచ్ దారం విజయ్‌లు ఇంటింటికీ తిరుగుతూ ఫ్యాన్ గుర్తుకే ఓటు వేయాలని అభ్యర్థించారు. ఆయా గ్రామాలు, వార్డులలో వైఎస్సార్ సీపీ నేతల ప్రచారానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.



ఐలవరంలో ఎన్నికల ప్రచారంలో డాక్టర్ అమృతపాణి, ఎస్పీరెడ్డి, పార్టీ శ్రేణులు



రేపల్లె మండలం వేజెళ్లవారిలంకలో ప్రచారం నిర్వహిస్తున్న స్థానిక నాయకులు



రేపల్లె పట్టణం 23వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



రేపల్లె 9వ వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న కౌన్సిలర్ బొలిశెట్టి సత్యనారాయణ

చంద్రబాబును జనం నమ్మేరోజులు కావు

- ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి
- పెదపులివర్రులో ఇంటింటా ప్రచారం

భట్టిప్రోలు: ఎన్నికల్లో శత్రువులంతా ఏకమైనా అంతిమ విజయం వైఎస్సార్ సీపీ దేనని ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి అన్నారు. ఆదివారం పెదపులివర్రులో ఇంటింటా ప్రచారం నిర్వహించి కరపత్రాలు అందజేశారు. ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులుగా వరికూటి అశోక్‌బాబు, నందిగం సురేష్‌లను గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి ఇంటికి వైఎస్సార్ సీపీ మేనిఫెస్టోను చేరవేయాలని ఇచ్చిన పిలుపు మేరకు 'జగన్ కోసం సిద్ధం' కార్యక్రమంలో భాగంగా మేనిఫెస్టోలోని ప్రధాన అంశాలను ఓటర్లుకు వివరిస్తున్నారు.ఎంపీపీ లలిత కుమారి మాట్లాడుతూ చంద్రబాబు మేనిఫెస్టోలో అమలు కాని హామీలను ఇచ్చి ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారన్నారు. మరోసారి మోసపోవడానికి ప్రజలు సిద్ధంగా లేరన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు జంపని మునిలక్ష్మి, నిమ్మగడ్డ ప్రమీల, బూత్ కమిటీ కన్వీనర్ దావూరి నాగమల్లేశ్వరరావు, బూత్ కమిటీ సభ్యులు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పెదపులివర్రులో ఇంటింటి ప్రచారంలో ఎంపీపీ లలిత కుమారి, నాయకులు

ప్రచారంలో దూసుకుపోతున్న స్టార్ క్యాంపెయినర్లు



భట్టిప్రోలులో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు

అమృతలూరు(భట్టిప్రోలు): వైఎస్సార్ సీపీ స్టార్ క్యాంపెయినర్లు ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు వరికూటి అశోక్‌బాబు, నందిగం సురేష్‌ల విజయం కోరుతూ ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్నారు. అమృతలూరులో ప్రతి నిత్యం వైఎస్సార్ సీపీ ముస్లిం మైనార్టీ నాయకులు ఇమామ్ హుస్సేన్ ఆధ్వర్యంలో ప్రచారం చేస్తున్నారు. ప్రజలను కలసి ఓట్లు అభ్యర్థిస్తున్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. అవ్వాతాతల వద్దకు వెళ్లి వారితో ఆప్యాయంగా మాట్లాడారు. ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేయాలని అభ్యర్థించారు. ప్రతి నెల ఒకటో తేదీన పింఛన్ ఇంటికి రావాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని కోరుతున్నారు.

భట్టిప్రోలులో..

భట్టిప్రోలులో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో సర్పంచ్ దారా రవి కిరణ్మయి, జెడ్పీటీసీ సభ్యురాలు తిరువీధుల ఉదయభాస్కరి, వైస్ ఎంపీపీ కొతరపు పిచ్చయ్యశాస్త్రి, కుందేటి రమేష్, ఎంపీటీసీ సభ్యులు గద్దె సుశీల, కొతరపు పద్మావతి, పంచాయతీ వార్డు సభ్యులు పెరికల శ్యామ్, వైఎస్సార్ సీపీ నాయకులు మద్దుల గిరిధర్, దారా చెన్నయ్య, టి. వెంకటేశ్వర్లు, ఎస్ మనోహర్, ఎంఏ రహమాన్, పీఎస్ఆర్, అబ్దుల్లాబేగ్, జె. దయమ్మ, బి.దిలీప్, టి.బాలాజీ, బుల్లబ్బాయి పాల్గొన్నారు.

శ్రామిక వర్గ పక్షపాతి కారల్ మార్క్స్



బాపట్ల: పోరాడితే పోయేది ఏమీలేదు బానిస సంకెళ్ళు తప్ప అనే నినాదాన్ని శ్రామిక వర్గానికి అందించిన ప్రపంచ శ్రామిక వర్గ పక్షపాతి కారల్ మార్క్స్‌గా నేటి యువతరం తెలుసుకోవాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు మేకల ప్రసాద్ పేర్కొన్నారు. కారల్ మార్క్స్ 206వ జయంతి సందర్భంగా బాపట్లలోని డ్రైవర్స్ కాలనీలో ఆదివారం ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా మేకల ప్రసాద్ మాట్లాడుతూ శ్రామికుల కోసం అనునిత్యం పోరాటం చేసిన కారల్‌మార్క్స్ సిద్ధాంతాలు నేటి యువతరానికి ఎంతో ఉపయోగకరమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమం నాయకులు ఓ.కల్పన, ఏ.మరియమ్మ, పోలమ్మ, రంజాన్, జాన్, మౌలాలి పాల్గొన్నారు.

అంబటి మురళీకృష్ణను మెజార్టీతో గెలిపించాలి



పొన్నూరు : రానున్న ఎన్నికలలో వైఎస్ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి మురళీకృష్ణని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మాదిగ మహాసేన అధ్యక్షులు కొరిటిపాటి ప్రేమ్ కుమార్ కోరారు. ఆదివారం ములుకుదురులో నిర్వహించిన సమావేశంలో మాదిగలంతా వైఎస్సార్ సీపీ వెంటే ఉండాలన్నారు. రానున్న ఎన్నికలలో అంబటి మురళీకృష్ణకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఎన్నికల ప్రచారం కరపత్రాలను పంపిణీ చేశారు. జగన్ మోహన్‌రెడ్డి పేదల సంక్షేమం కోసం అమలు చేసిన పథకాలను వివరించారు. కార్యక్రమంలో జిల్లా మాదిగ మహాసేన కూచిపూడి గోపి, తాడికొండ రత్నబాబు, కూచిపూడి భూషణం, రావుల జగదీష్ , నలుకుర్తి సుబ్బారావు, రావుల, పత్తిపాడు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చిలుక రమేష్ పాల్గొన్నారు.

నేత్రానందంగా పుట్టలమ్మ శిడిమాను రథోత్సవం



సిడిమాను రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

యాజలి(కర్లపాలెం): కోరిన కోర్కెలు తీర్చే యాజలి గ్రామదేవత శ్రీ పుట్టలమ్మ వారి తిరునాళ్ల సిడిమాను రథోత్సవం ఆదివారం రాత్రి కన్నుల పండువగా జరిగింది. తిరునాళ్లను పురస్కరించుకుని పుట్టలమ్మ అమ్మవారి విగ్రహాలకు నూతన పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు. వివిధ రకాల పూలు, పూలమాలలతో ప్రత్యేక అలంకరణ చేశారు. శిడిమాను ఉత్సవంలో భాగంగా శిడిమానును పలు రకాల పూల మాలలతో అలంకరించారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు తాము పండించిన పంటలను అమ్మవారి శిడిమానుకు కట్టి పూజలు చేశారు. మంగళ వాయిద్యాలు, కనకతప్పెట్లతో సాంప్రదాయం ప్రకారం పెండ్లి కుమారుడిని ఆలయం వద్దకు తీసుకువచ్చి మేకపోతుకు విశేష పూజలు నిర్వహించారు.

ఆలయంలోని పుట్టలమ్మ అమ్మవారి ప్రతిమను బుట్టలో ఉంచి తీసుకువచ్చి శిడిమాను రథంపై ఉంచారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు అమ్మవారి సిడిమాను అగ్రభాగాన ఉన్న ఇనుప బోనులో మేకపిల్లను ఉంచి పూజలు చేశారు.

తిరునాళ్లకు పోటెత్తిన భక్తులు

భక్తుల జయజయ ధ్వానాల మధ్య అమ్మవారి శిడిమానును పైకి లేపారు. భక్తులందరూ పారవశ్యంతో అమ్మవారి శిడిమానును దర్శించుకుని కొబ్బరి కాయలు, వివిధరకాల పండ్లు, పువ్వులను మేకపిల్ల ఉన్న బోనుపై విసిరారు. అనంతరం అమ్మవారి శిడిమానును మంగళ వాయిద్యాలు, కనకతప్పెట్లతో గ్రామంలోని ప్రధాన వీధులలో ఊరేగింపు నిర్వహించారు. అమ్మవారి ఆలయానికి వచ్చిన వేలాది మంది భక్తులు రథోత్సవాన్ని తిలకించి గుడి చుట్టూ ప్రదక్షిణలు చేసి పసుపు కుంకుమలతో అమ్మవారికి పూజలు చేశారు. ఆదివారం ఉదయం యాజలి శివారు సమీప గ్రామాలలోని రైతులు తమ పశువులను పుట్టలమ్మ అమ్మవారి గుడి చుట్టూ ప్రదక్షిణలు చేయించి తమ పాడిపంటలు వృద్ధి చెందాలని పూజలు చేశారు. తిరునాళ్ల సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఆలయం వద్ద ఏర్పాటు చేసిన విద్యుత్ ప్రభలు ఆకర్షణగా నిలిచాయి.

కులం పేరుతో దూషణపై కేసు నమోదు

గుంటూరు ఈస్ట్: కులం పేరుతో దూషించిన పలువురిపై అరండల్‌పేట పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాలు.. సంజీవయ్యనగర్ ఫస్ట్ లైన్‌లో నివాసించే ద్వారక మధ్యవర్తుల ద్వారా ప్రైవేట్ బ్యాంకులో లోన్ తీసుకుంది. ఐదు నెలలుగా బ్యాంకు వాయిదాలు చెల్లించడం లేదు. మధ్యవర్తిగా వ్యవహరించిన లక్ష్మి, గాయత్రి, కల్యాణి, బాలు ఆదివారం ద్వారకా వద్దకు వెళ్లి లోన్ ఎందుకు చెల్లించడం లేదని అడిగారు. వారి మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. లక్ష్మి, గాయత్రీ, కల్యాణి, బాలు కులం పేరుతో దూషించి చెయ్యి చేసుకున్నారు. ద్వారాక ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే లక్ష్మి, గాయత్రీ, కల్యాణి, బాలు లోన్ డబ్బులు అడిగేందుకు ద్వారక ఇంటికి వెళ్లగా ఆమె తండ్రి నలుగురిపై దాడి చేసినట్లు ఫిర్యాదు మేరకు పోలీసులు మరో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గుంటూరు ఆటోనగర్‌లో అగ్నిప్రమాదం



పెదకాకాని: గుంటూరు ఆటోనగర్‌లో పాత వాహనాల విడిభాగాలు అగ్నికి ఆహుతైన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. పెదకాకాని పోలీసుస్టేషన్ పరిధిలోని ఆటోనగర్ నుంచి అగతవరప్పాడు సాయిబాబా మందిరం వైపు వెళ్ళే రోడ్డు శివారు ప్రాంతమైన రైల్వేగేటు వద్ద పాత , తుప్పుపట్టిన, వేలం పాటల్లో దక్కించుకున్న వాహనాలు, విడిభాగాల నిల్వ ప్రాంతంలో ఆదివారం నిప్పు అంటుకుంది. మంటలు వ్యాపించి పాత వాహనాలు వాటి విభాగాలు అగ్నికి ఆహుతయ్యాయి. స్థానికుల సమాచారంతో అక్కడికి చేరుకుని అగ్నిమాపకశాఖ సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ కె వీరాస్వామి తెలిపారు.

చంద్రబాబు పాలనలో కాపులకు తీరని అన్యాయం



పెరవలి ఎన్నికల ప్రచారంలో వరికూటి అశోక్‌బాబు

- వేమూరు ఎమ్మెల్యే అభ్యర్థి వరికూటి అశోక్‌బాబు
- పెరవలి, పెరవలిపాలెం గ్రామంలో ఎన్నికల ప్రచారం

పెరవలిపాలెం(వేమూరు): కాపు సామాజికవర్గ ప్రజలకు చంద్రబాబు మోసం చేస్తాడని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వరికూటి అశోక్‌బాబు అన్నారు. వేమూరు మండలంలోని పెరవలి, పెరవలిపాలెం గ్రామంలో ఎన్నికల ప్రచారం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాపు మహానేత వంగవీటి మోహన్‌రంగాను హత్య చేయించింది చంద్రబాబునాయుడు కాదా అని ప్రశ్నించారు. ఆయనను దారుణంగా నడి రోడ్డుపై హత్య చేయించిన తెలుగుదేశం పార్టీకి ఓట్లు ఎలా వస్తాయని అన్నారు. 2014 ఎన్నికల తర్వాత కాపు రిజర్వేషన్ కోసం పోరాటం చేసిన ముద్రగడ పద్మనాభంను ఎలాంటి ఇబ్బందులు పెట్టారో కాపులు గుర్తు చేసుకోవాలని అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సార్వత్రిక ఎన్నికల్లో కాపులకు 30 ఎమ్మెల్యే సీట్లు ఇవ్వడం జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీ కాపులకు ఎన్ని సీట్లు ఇచ్చిందో ఆ పార్టీ తెలుగు దేశం నాయకులు తెలుసుకోవాలని కోరారు. 45 సంవత్సరాలు నిండిన కాపు మహిళలకు కాపు చేయూత పథకం ద్వారా రూ.18 వేలు వారి అకౌంట్‌లో వేయడం జరిగిందన్నారు. వైఎస్సార్ సీపీలో కాపు సామాజికవర్గం ప్రజలకు అధిక ప్రాధాన్యత కల్పించడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పెరవలి, పెరవలిపాలెం గ్రామ సర్పంచ్‌లు దాది వెంకట లక్ష్మీరాజ్యం, విష్ణుమొలకల మైథిలి రాణి, విష్ణు మొలకల వెంకట రెడ్డియ్య, దాది సుబ్బారావు, ఎంపీటీసీ దాసరి శివపార్వతి, దాది రజిని, చందోలు డేవిడ్ విజయకుమార్, బొల్లిముంత ఏడుకొండలు, గాజులు భాను ప్రకాశ్, మాజీ జెడ్పీటీసీ విష్ణుమొలకల వెంకటేశ్వరావు, గాజుల మునసాబు, లంక శ్రీను, కంచె నాంచారయ్య, దాసరి బాల సుందరావు, బండారు బాజీ, చిలకా కిరణ్, చిలకా బాబురావు, పెరవలి మోషే, పెరవలి జేమ్స్, దున్నా బాబురావు, పెరవలి గ్రామ నాయకులు దాసరి మోహనరావు, పట్టెల రంగబాబు, దాది కాకులేశ్వరరావు, దాసరి పోతురాజు, ధూళ్లపూడి శ్రీనివాసరావు, తోటకూర ధర్మారావు, రంగి శెట్టి శ్రీనివాసరరావు, రాఘవ, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాపట్ల అభివృద్ధి కోనాతోనే సాధ్యం



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న యేట్ర అశ్వినిరెడ్డి

పిట్టలవానిపాలెం: బాపట్ల జిల్లా అభివృద్ధి కోన రఘుపతికే సాధ్యమని వైఎస్సార్ సీపీ నాయకురాలు, బాపట్ల జిల్లా మహిళా అధ్యక్షురాలు యేట్ర అశ్వినిరెడ్డి అన్నారు. మండలంలోని పిట్టువారిపాలెం గ్రామంలో బాపట్ల నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి కోన రఘుపతికి మద్దతుగా ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. 2019 ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను 99.5 శాతం అమలు చేసి నవరత్నాల రూపంలో సంక్షేమాన్ని ప్రజలకు అందించి ఎన్నికలకు వెళ్తున్నట్లు తెలిపారు. 58 నెలల కాలంలో రుణమాఫీలు, ఆర్‌బీకే, సచివాలయాల భవన నిర్మాణాలు పూర్తయ్యాయని మళ్లీ సీఎం జగన్ ముఖ్యమంత్రి అయితేనే సంక్షేమం, అభివృద్ధి పథకాలు యధాతథంగా కొనసాగుతాయన్నారు. బాపట్ల జిల్లాను సాధించడంతో పాటు వైద్య కళాశాలను సైతం బాపట్లలో ఏర్పాటు చేసేందుకు కృషి చేసిన బాపట్ల శాసన సభ్యులు కోన రఘుపతిని మూడోసారి ఆశీర్వదించాలని కోరారు. ఆమె వెంట వైఎస్సార్ సీపీ నాయకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రశాంతం

తొలిరోజు ఓటు వినియోగించుకున్న 1192 మంది ఉద్యోగులు

రేపల్లె రూరల్: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా రేపల్లె అసెంబ్లీ నియోజకవర్గంలో ఆదివారం పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కార్యక్రమం ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. పట్టణంలోని ఆర్‌సీ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి హెలా షారోన్ మాట్లాడుతూ రేపల్లె నియోజకవర్గంలో పోస్టల్ బ్యాలెట్ ఓట్లకు 3,010 మంది దరఖాస్తు చేసుకోగా ఆదివారం తొలిరోజు అసిస్టెంట్ పోలింగ్ అధికారులుగా విధులు నిర్వర్తించేవారు 1320 మంది ఓటు హక్కు వినియోగించుకోవాల్సి ఉండగా వీరిలో 1192 మంది ఓటును వినియోగించుకున్నారని చెప్పారు. సోమవారం పీఓలకు ఆర్‌సీ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ కార్యక్రమం ఉంటుందని, పీఓలు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

ముగిసిన పోస్టల్ బ్యాలెట్ పోలింగ్

వేమూరు: ఈ నెల 13న జరగునున్న సార్వత్రిక ఎన్నికలకు పోస్టల్ బ్యాలెట్ ఎన్నికలు నిర్వహించడం జరిగిందని నియోజక వర్గ ఎన్నికల అధికారి వసంతరాయుడు తెలిపారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎన్నికలు నిర్వహించారు. గ్రామ సచివాలయ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఉపాధ్యాయులు ఓటింగ్‌లో పాల్గొన్నారు. 749 ఓట్లకు గానూ 670 ఓట్లు పోలైనట్లు ఆయన తెలిపారు.



రేపల్లెలో ఓటు వేసేందుకు క్యూ కట్టిన ఉద్యోగులు



వేమూరులో పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వేసేందుకు నిరీక్షిస్తున్న ఉద్యోగులు

సుద్దపల్లిలో క్రికెట్ టోర్నీ ప్రారంభం

క్రికెట్ ఆడి ప్రారంభించిన వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి

సుద్దపల్లి(చేబ్రోలు): క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయని వైఎస్సార్‌సీపీ పొన్నూరు ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి మురళీకృష్ణ అన్నారు. చేబ్రోలు మండలం సుద్దపల్లిలో ఆదివారం సుద్దపల్లి ప్రీమియర్ లీగ్ (ఎస్‌పీఎల్) క్రికెట్ పోటీలను అంబటి మురళీకృష్ణ ప్రారంబించారు. ఆటగాళ్లతో కలిసి బ్యాటింగ్ , బౌలింగ్ చేస్తూ తోటి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ప్రారంబోత్సవ కార్యక్రమంలో అంబటి మురళీకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు, యువకులు చదువుతో పాటు ఆరోగ్యానికి క్రీడలు ముఖ్యమేనన్నారు. టోర్నమెంటు నిర్వహకులు మునలా సుబ్బారావు, నాగరాజు, సుంకర శివకృష్ణ, తోట నాని, శ్రీనివాసరావు పాల్గొన్నారు.



చేబ్రోలు మండలం సుద్దపల్లిలో క్రికెట్ టోర్నీ ప్రారంభోత్సవంలో అంబటి మురళీకృష్ణ